# రెండు బంట్లు పోయాయి...

పూసపాటి కృష్ణంరాజు



గంట నాలుగైనా వైశాఖమాసం ఎండ తీవ్రంగానే వుంది. నా వీధిలో తాతగారూ నేనూ చదరంగం ఆడ్డం గురించి కూర్చున్నాం. ఆట మంచి రసకందాయంలో వుంది. అంతలో చుట్టూ మూగి ఎవరికి తోచిన ఎత్తు వాళ్ళు గట్టిగా పలుకుతూ విడిచేట్టు చెప్పుతున్నారు.

సుభద్రం శంకరం సైకిళ్ళు దిగేరు.

"ఏం బాబూ ఎక్కడ్నుంచి రావడం?" అని నరసింహరాజుగారు తెలిసి పలకరించేరు.

ఆట ఆపి అంతా అటు తిరిగేం.

"ఎందుకు వచ్చేరు ఏమిటి విశేషం తాతా" అని తాతగారు శంకరాన్ని పలకరించేరు. తాతగారికీ తెలుసు అసలు వాళ్ళెందుకొచ్చిందీను.

"పెళ్ళికి చెప్పడానికొచ్చేవట్టుంది" అన్నారు ముఖ్యంగా 'రాంభద్రరాజుగారు'.

ఇహ దాచడం ఎందుకని పెద్దవారైన తాతగారితో, 'వాళ్ళ పెత్తండ్రి కూతుర్ని కృష్ణవేణిని శ్రీ రాజా కలిదిండి నీలాద్రిరాజు మానగారి కుమారుడు వరహాలరాజుకిచ్చి, వచ్చే శనివారం ఉదయం 6 గంటలకి విజయవాడలో వారి స్వగృహంలో వివాహం జరిపించడానికి పెద్దలు నిశ్చయించినారని–మిమ్మల్నందర్నీ శుక్రవారం నాటికే దయచేయవలసినదిగా శ్రీ పెదబాపిరాజుగారు మనవి చేయమన్నారు" అని–సుభద్రం చెప్పేడు.

"దానికేముంది. తప్పకుండా వస్తామని మీ పెదబాపిరాజుతో చెప్పు" అని తాతగారు సెలవిచ్చేరు.

"పెళ్ళికి ఏటపోతులు ఏమాత్రం జాగ్రత్త చేసేడోయ్ మీ పెదబాపిరాజు?" అన్నారు భోజనప్రియులైన "బంగార్రాజుగారు."

"తమ దయవల్ల వాటికేం లోటు రానీంలెండి" వెంటనే అందుకున్నాడు శంకరం.

అంతా ఘొల్లున నవ్వుకున్నాం.

శంకరం సుభద్రానికి సైగ చేసాడు.

వాళ్ళిద్దర్నీ కూర్చోమని. ఫలహారం, మంచినీళ్ళు తీసుకొచ్చి యిచ్చేను. వాటిని పుచ్చుకుని పెళ్ళికి తప్పకుండా రావాలని అందరితోనూ పేరుపేరున మరిమరి చెప్పి సెలవు తీసుకుని వెళ్ళిపోయేరు.

"ఇంట్లో శాల్తీలే కొడుకు శంకరంవుండగా దూరపు సమ్మంధాలకు పోయేదేమిటి చెప్మా" అన్నారు నరసింహరాజుగారు.

"ఈ పెళ్ళికొడుకు ఏం చేస్తున్నాడు బాబూ" అని ప్రశ్నించేరు తాతగారు.

"నిత్యంగా సెబ్బంది మద్రాసులో వున్నాట్ట" అన్నాను ఏదో కొంత తెలిసినట్టు.

తాతగారు చదరంగం ఎత్తుల్లో పడి, ఏమాత్రం ఆస్తిపాస్తులున్నాయి అక్కడేం చేస్తున్నాడు అన్న వివరాల్లోకి దిగేరు.

'బ్రతుకు జీవుడా' అనుకున్నాను.

"ఏమిటో శక్తి తగ్గిపోతూంది. వారం తె పెద్దపెట్టున తిర్గొస్తానుకుంటాను. ఈ పెళ్ళికి తప్పకుండా వెళ్ళాల్సేవుంది – ఏమోయ్ పెదబాబూ నీ షవర్లెండికి రంగులు వేయించడం అయిందనిటే! నలుగురం సరదాగా వెళ్దాం' అన్నారు తాతగారు.


"యివాళ పూర్తిచేసేం మధ్యాహ్నం కవర్లు పంకే పెట్టిద్దామనుకుంటున్నాను తప్పకుండా అలాగే వెళ్దాం తాతయ్యా." అని చెప్పుకున్నారు పెదబాబు.

తిరిగి అంతా చదరంగంలో మునిగిపోయేం.

ఆడపెళ్ళివారి వూరు మా గ్రామానికి సరిగ్గా రెండుక్రోసుల దూరంలో వుంది. పెళ్ళి శుక్రవారం ఆ మధ్యాహ్నం భోజనాలు చేసి తగు వస్తువులన్నీ సర్దుకుని అంతా ప్రయాణం అయ్యాం

నేనూ తాతగారూ కొత్తగా రంగులు వేసిన పెదబాబు షెవర్లెట్ బండిలో చదరంగం బల్ల పెట్టుకుని కూర్చున్నాం. పెదబాబు మెత్తల్ని కూర్చుని ముకుదాళ్ళు చేత్తో గట్టిగా పట్టుకుని 'ఏ హేయ్ ఉడో' అని ఎద్దుల్ని ఉరకించేడు. పాతికోపు లగవ పరిగెడుతూంటే ఒళ్ళన్నీ ఒకదానికొకటి సాగిపోయినై.

పెళ్ళివారి ఊరు చేరుకోవడానికి మూడుక్రోసులుందనగా పట్టలేరు పాలెందగ్గర బండి నిలిపి అంతా దిగేం. పెళ్ళి ఏర్పాట్లన్నీ పెద్ద పటాటోపంగా జరిగిపోతున్నాయి. పాలెంముందు పెద్ద పందిరి, ఎక్కడ



చూసినా మామిడాకు తోరణాలు. రంగుల గొలుసులూను, రాటకు రంగు కాగితాలు చుట్టేరు. పందిట్లో కట్టిన కాగితపు బుట్టలు గాలికి రెపరెపలాడుతూంటే చూడ ముచ్చటగావుంది.

పెళ్ళికుమార్తె తండ్రిగారూ, పినతండ్రిగారూ వచ్చి మమ్మల్ని దయచెయ్యమని ఆహ్వానించేరు. సగౌరవంగా పిల్లలూ బంధువుల కోసం ప్రత్యేకం ఏర్పాటు చేసిన బసలోకి దించి పెదబాబు నౌకర్లను పురమాయించారు.

సుభద్రం వచ్చి "సీమనుకి పంపిన బట్టలు చాలవేమో మన బట్టలు కూడా పంపిస్తే బావుంటుంది" అన్నాను నసుగుతూను.

'దానికేవుంది; తప్పకుండా, వెంటనే పంపిస్తాం" అని పెదబాబు పాలేర్నొకణ్ణి పిలిచి జాగ్రత్తగా బట్టలు తీసుకుని సీమనుకి ఇచ్చిరమ్మని చెప్పేరు.

"విడిది ఎక్కడ ఏర్పాటు చేయిస్తున్నారోయ్" అని తాతగారు అడిగేరు.

"మా సత్రంలో అంతా శుభ్రం చేయించి జంబుఖానాలూ చాపలూ పరిపించేం తాతగార్కూ" అని శంకరం తండ్రిగారు అప్పలనరసింహరాజుగారు చెప్పేరు.

"మా సత్రంలో ఏమిటోయ్! లక్ష్మీవిలాసంలోనో, నీ తోటమహల్లోనో చెయ్యకలసిందే" అన్నారు తాతగారు.

"ఏదో అంతే; యిదే బావుంటుంది హాయిగా గాలి వేస్తుంది, అంటే సరే అన్నాను" అన్నారు పెద్దవారైన తాతగారి దగ్గర వినయం నీళ్ళనములుతూ పెళ్ళికుమార్తె తండ్రిగారు.

'బాగానే వుంది!' అన్నారు తాతగారు సంతోషంగా.

రెండు నిమిషాలు నిశ్శబ్దంగా అంతా వుండిపోయేరు. తరువాత ఎవరి పనులు వాళ్ళ అగ్గొప్ప పెళ్ళి పెద్దలంతా హడావిడిగా వెళ్ళిపోయేరు.

సాయింత్రం పెదరాజుగారి వరసను కూర్చుని తాతగారు బాతాఖానీ మొదలెట్టారు.

అనుకున్న వేళకు రైలు రావటంతో మేం పెళ్ళివారంతా బళ్ళు గట్టేరు. కాని అనుకున్నంతమంది తర్లి రాలేరు. బళ్ళు చాలామట్టుకు ఖాళీగానే తిరిగొచ్చినై. మేం పెళ్ళివారి బసలో అంతా స్నానాలు చేసి బట్టలు వేసుకుని పెళ్ళికొడుకుని ముస్తాబు చేసి విడిదికి బయల్దేరే వేళకి రెండు గంటలు దాటింది.

యీలోగా ఆడపెళ్ళివారంతా అటు తిరిగీ యిటు తిరిగీ నిలువుచాకిరి చేసేరు.

పెళ్ళికొడుకుని ముత్యాల పల్లకీలో కూచోపెట్టి బాజాభజంత్రీలతో తీసుకొచ్చేరు. పెళ్ళికొడుకు విడిదిలో కూర్చున్న తరువాత ఆడపెళ్ళివారంతా కలసి విడిదిలోకి వెళ్ళేరు. మేం పెళ్ళివారంతా నిలుచుని ఒకరొకరికి చేతులు చూపిస్తూ పరిచయం చేస్తుంటే ఆయనే అయ్యంగారని గౌరవించుకున్నారు. తలపాగాలు చుట్టుకుని తిలకం దిద్దుకుని యిస్త్రీమడతలు నలక్కుండా విడిదిలో వేసిన తివాసీ మధ్యకు వెళ్ళి సర్వాంగా అంగుళమైనా ప్రక్కకు ఒంగకుండా బిగిసి కూర్చున్నారు. 'బంగార్రాజు' యింతవరకూ మడత నలక్కుండా భద్రంగా మట్టి మడిచి దాచినది తెచ్చిన జరీకండువా నులిపి సాపుచేసుకుని భుజంమీద వేసుకున్నారు.

పురోహితులు లగ్నపత్రాలు రాసేరు. పనసలు కొట్టించేరు. రెండుపక్షాల తరఫునా సత్కారాలు జరిగినై. విడిదిలో గ్రామంలోవున్న పెద్దవాళ్ళు చేరి మాటాడుకుని పెళ్ళికొడుకునీ పెళ్ళివారినీ చూసి 'శభాష్' అన్నారు.

పెళ్ళికుమారుడు పెట్రోమేక్సు లైటు వెలుగులో చెమక్కుమంటు జరీతలపాగా 'జీనియస్ ఫేస్' మెరుస్తూంటే, మెత్తని పరుపుమీద సింహాసనం అనుకుని ఎత్తుగా వున్న మా పుష్పద్దంలో ప్రతిబింబం చూసుకుంటూ, రాజఠీవితో కళకళలాడుతున్నాడు. అత్తరు మట్టా వెండిపళ్ళెలలోనూ యితర పళ్ళెలలోనూ తెచ్చిన ఫలహారాలు ఘుమఘుమలాడే పరిమళాలు విరజిమ్ముతున్నాయి. పెళ్ళికొడుక్కి రెండువైపులా తోటిపెళ్ళికొడుకులు సురవాలూ షేర్వాణీలూ బిగించి గిలకచుట్టుగా తలపాగాలు చుట్టుకుని బొమ్మల్లా కూచున్నారు యిద్దరూ ఒక్క పోలికనే వున్నారు.

"వడ్డనలు అయినాయి. భోజనాలకి ఎము

# ★ రెండు బంట్లు పోయాయి ★

చెయ్యండి" అని లోపల్నుంచి కబురొచ్చింది.

పెట్రోమేక్సు లైట్లతో సహా అంతా పోలోమని భోజనాలకి వెళ్ళిపోయేం.

వంటకాలన్నీ రుచికరంగా చేసివున్నాయి. తాతగారికిమాత్రం యీ శాకాహారం పడినట్లు లేదు.

"పూతమట్టలు మా బాగున్నాయండీ" అని నా ప్రక్క కూచున్న పడమటరాజు గారు పాస్ చేసేరు. భోజనాలయింతరువాత తాంబూలాలు వేసుకుని బసలకు చేరుకున్నాం.

"ఏమిటో మొగపెళ్ళివారు కొంచం తక్కువగా కనిపిస్తున్నారు!" అన్నారు తాతగారు. ఆ భాగం నాకేం కనుపించలేదు.

"దూరంకదూ అందుకని ఏదో తరుమాత్రం వచ్చుంటారు" అన్నాను.

"అదేమిటి? మా రోజుల్లో మాత్రం దూరపు చుట్టరికం చెయ్యలేదూ? చిన బాబు పెళ్ళికి ముప్పై కోర్లలోనూ ఇరవై బస్సులలోను తర్లి వెళ్ళేం. ఆ సప్లయి ప్లేమిటి ఆమర్యాదలేమిటి..." అన్నారు తాతగారు ఆవలిస్తూను.

"తెల్లవారుజామున లేపండి తాతగార్ని కళ్యాణమండపంలోకి వెళదాం అని చెప్పి తాతగారికి నిద్రాభంగం రాకుండా వుండాలని లేచి దూరంగా చతుర్ముఖపురాణంలో వున్న సుభద్రం శంకరంవాళ్ళ దగ్గరకు వెళ్ళి నేనూ ఒక చెయ్యి కలిపేను.

'రాజాకి మూడు పాళ్ళూ మారాణీ' ఎత్తి మూడు బేస్తులూ పంపకం పెట్టేను. "నీకెందుకురా యీ తద్దినం. సత్తెప్ప ఎత్తులూ నువ్వూనూ;" అన్నాడు శంకరం. అలిగి ఆట మానుకుని వెళ్ళి పడుకున్నాను.

అనుకున్నట్టూ తెల్లవారుజామున నాలుగు గంటలకే తాతగారు లేచిపోయేరు నిద్దర ముంచుకొస్తున్నా. నేనుకూడా లేచి కాలకృత్యాలు తీర్చుకుని స్నానం చెయ్యడానికి వెళ్ళేను.

వసారా ప్రక్కనే గొత్తిపోతుల్ని చంపి చర్మాలు తీస్తున్నారు. 'బంగార్రాజూ రాంభద్రరాజూ' కత్తిపీటలు వేసుకుని చాపల ముందు కూచున్నారు. 'బంగార్రాజు'ని చూసి నవ్వుకుంటూ స్నానంచేసి బట్టలు వేసుకుని చదరంగంబల్ల పట్టుకుని తాతగారితో సహా కళ్యాణమండపంవున్న నాలుగిళ్ళ భవంతీ చేరుకున్నాను.

అప్పటికే బంధువులతో కళ్యాణమండపం, నాలుగిళ్ళ భవంతీ నిండిపోయేయి. పురోహితులు లయబద్ధంగా మంత్రోచ్చారణ చేస్తున్నారు. భజంత్రీమేళం ఎడతెరిపి లేకుండా మోగిపోతూంది.

పెళ్ళికుమార్తె తాతగారు హుక్కా పీలుస్తూ మా తాతగారినీ చదరంగం బల్లనీ ఆహ్వానించారు. యిద్దరూ చిన్నప్పటినుండీ చదరంగంలో జమాజెట్టీలే. తాతగారే ఎత్తు వేసేరు. నేను దగ్గరకూచుని ఆసక్తితో దీక్షగా ఎత్తులు చూస్తున్నాను.

శంకరం వచ్చి పిలిస్తే లేచి వెళ్ళేను. సుభద్రం, శంకరం, నేనూ కలసి వెండి పళ్ళేలలో అమర్చిన అత్తరు తాంబూలాలూ, కర్పూరపు పుల్లలూ తలా ఒకటీ యిచ్చి పన్నీరు చల్లేం. చందన తాంబూలాది సత్కారాలన్నీ యథావిధిగా జరిగిపోయినై.

దక్షిణాపు గదిలో అవిరేణి దించేరు. గదంతా పిల్లలతోనూ పేరంటాళ్ళతోనూ నిండిపోయింది. తలుపుకి కొంచం సందు చేసుకుని పేరంటాళ్ళంతా ఒకరిమీద ఒకరు పడి కళ్యాణమండపంలో జరుగుతూన్న తంతు చూస్తున్నారు. గది దాటి రావడానికి శక్యం కాదు. మండువానిండా రాజులే.

పెళ్ళిపీటలమీద కూచుని పెళ్ళికొడుకు హోమం చేస్తున్నాడు పెళ్ళికూతురు చుట్టూ తెర వేసి పట్టుకున్నారు. చెట్టంత విసినకర్రకు చుట్టూ జాలుకట్టి ఇంటి మంగలి విసురుతున్నాడు. ముహూర్తం సమీపిస్తోంది.

పెళ్ళికొడుకు మేనమావ సూరపరాజు గారు బుగ్గమీసాలు దువ్వుకుంటూ తలపాగా ఎగరవేసుకుంటూ వచ్చి పెళ్ళికొడుకు చెవులో ఏదో చెప్పేరు. పెళ్ళికొడుకూ ఆయనా కలసి ఏదో గుసగుసలాడుకుంటున్నారు.

శంకరం తండ్రిగారు సుభద్రాన్ని దగ్గరకు పిలచి "ఏమిటి బాబూ ఆ మీసాల మహారాజు పెళ్ళికొడుకు చెవి కొరికేస్తున్నాడు" అన్నారు హాస్యధోరణిలో.

"ఏముంది గౌరీదేవిని ఎలా సంగ్రహించుకుపోవడమా అని ప్లాను వేసుకుంటున్నట్లున్నారు" అన్నాడు పెదబాబు.

"ఆ పప్పులేం వుడకవు. మా తమ్ముడ్ని సన్నాయిపాత్రం భద్రంగా చూడమని కాపలా పెట్టేనులెండి" అని శంకరం హుషారుగా చెప్పేడు.

"అవునగోయ్, అదేకాదు ఆ దుక్క పూజ, కొబ్బరిబొండం, గోకలీ అవన్నీ చూడమను. పెళ్ళిదగ్గర సామ్రిగిలో ఒక్క పూచిక పుల్లైనా పెళ్ళికొడుకుతో వెళ్ళడానికి వీల్లేదు జాగ్రత్త" అని చెప్పి హెచ్చరించేరు.

పెళ్ళికొడుకు చెవినుంచి వూడిపడ్డ సూరపరాజు గారు గొంతు చించుకుంటూ. "ఆపండి సిద్ధాంతిగారూ మీ మంత్రాలు" అని 'ఘర్జిం'చేరు. ఆ కేకతో వాయిద్యాలు కూడా ఆగిపోయినై.

"యీ పెళ్ళి జరగడానికి వీల్లేదు. సూరపరాజంటే ఏమనుకున్నారో" అని చిందులు తొక్కడం ప్రారంభించేరు. వాతావరణం అంతా స్తంభించిపోయింది. అంతా ఆశ్చర్యపోయి చూస్తున్నారు ఎవరికీ ఏమీ అర్థం కావడం లేదు. తెల్లముఖాలు వేసి ఒకరొకర్ని చూసుకుంటున్నారు.

కంకణం కట్టుకున్న పెళ్ళికుమారుడు పీటలమీదనుంచి లేచిపోయేడు.

"డబ్బులేని దర్జాలూ మెహర్బానీలూ ఎందుకూ? సాంప్రదాయం! సాంప్రదాయం మాకూ వుంది చచ్చినంత. మా తాతలంతా మహారాజులే. అదేం పనికిరాదు. అనుకున్నట్టూ పదిహేను వేలూ నగదు చెల్లించవలసిందే. యివ్వలేకపోతే చెప్పండి వెళ్ళిపోతాం" అన్నాడు పెళ్ళికొడుకు.

చదరంగం ఆడుతోన్న తాతగారు 'అన్యా' అని నోరు నొక్కుకున్నారు.

డబ్బు. కట్నం కావాలి. తన కాలంలో యిలా ఏ పెళ్ళైనా జరిగిందా! పెళ్ళికొడుకు పీటలమీద కూర్చుని నోరు కదపడమే! హద్దూపద్దూ లేనట్టుంది. పైగా సాంప్రదాయం అంటాడు! చదువుకున్నాట్ట; చదువు. ఎందుకూ నా మోపికూడా" అనుకున్నారు తాతగారే.

"క్షమించాలి అన్న సమయానికి లెఖ్ఖ జరపలేరు. తప్పకుండా యిచ్చుకుంటాను. ముందీ తంతేదో కానివ్వండి" అని పెళ్ళికుమార్తె తండ్రిగారు సూరపరాజు గారి రెండు చేతులూ పట్టుకున్నారు.

"అంత్యనిష్ఠూరంకన్నా ఆదినిష్ఠూరం మేలన్నాడు. అదేమీ పనికిరాదు - రతిలేకపోతే మానుకోవాలి. ముందు డబ్బు పడి

---

బాకీదారు: నా లెఖ్ఖ తేలుస్తావా లేదా. దబ్బున తేల్చి చెప్పు.

యజమాని: ఉండవయ్యా గొడవ, ఇప్పట్లో తేలేదా ఏమన్నానా.

నీపని ఇట్లావుందా అని బాకీదారుడు టూకీగా ఇలా అన్నాడు.

"సరే అయితే వెంటనే నా బాకీ చెల్లించావని మిగతా వాళ్ళందరికీ చెప్పేస్తున్నాను."

---

# ★ రెండుబంట్లు పోయాయి ★

తేనే శుభకార్యం జరుగుతుంది. అంతే." అని పెళ్ళికొడుకు పెళ్లరుగు దిగిపోయేడు.

"వీడు రాచపుట్టుకే పుట్టాడా!" అనుకున్నాడు తాతగారు.

"కట్నం యిస్తున్నామన్నట్టు మా వెధవ నాతో చెప్పలేదండీ" అంటూ చదరంగం విడిచిపెట్టి లేచి వెళ్ళిపోయేరు పెళ్ళికుమార్తె తాతగారు.

బంధువు లందరిలోనూ పెద్ద కలకలం బయల్దేరింది. పెళ్లికుమారుడితో వచ్చిన పెద్దా చిన్నా ఎందులోనూ కలుగజేసుకోవడం లేదు. పెళ్ళికుమార్తె తండ్రిగారికి ముచ్చెమటలూ పోసినై. పెళ్ళికొడుకు ఎంత మాటన్నాడు! నలుగురిలోనూ పరువు పోయేటట్టుంది. ఎలాగ?

చరచర లోపిట్లోకి వెళ్ళేరు. బొట్టుపెట్టె తెరిచి వున్న నోట్లకట్టలన్నీ పెట్టి దులిపి తీసుకొచ్చేరు.

డబ్బు సూరపరాజుగారి కందిస్తూ "యీ ఐదు వేలూ వుంచండి. మిగతా లెఖ్ఖ జతపడగానే యిచ్చుకుంటాను" అన్నారు.

"మీ రేం పుచ్చుకోకండి మావయ్యా! యీ జతపడ్డాలూ లేకపోడాలూ నా కనవసరం. ఆమాట ముందే ఏడిస్తే జతపడిం తరువాతే వద్దుం, అనుకున్నట్టూ అక్షరాలా జరగాలి. డబ్బు ఒక్క పైసా తక్కువున్నా పనికి రాదు." అన్నాడు పెళ్లికొడుకు.

"ఏదో అంటున్నారు సర్దుబాటు చేస్తామని, ఎందుకు తొందరపడుతున్నావు బాబూ" అని మగపెళ్లివారితో వచ్చిన ఒక పెద్దాయన కలుగజేసుకున్నారు.

"తమరు కొంచెం నోరు మూయించండి" అని సూరపరాజుగారు ఆయనమీద విరుచుకు పడ్డారు. ఆయన వెంటనే లేచి తిరిగి చూడకుండా వెళ్ళిపోయేరు.

శంకరానికీ సుభద్రానికి చిర్రెత్తుకొచ్చింది. పెద్దలంతా చూస్తూ వుండిపోయేరు. ఏమిటి చెయ్యడం? కాలుగాలిన పిల్లుల్లా తిరుగుతున్నారు. గదిలో పేరంటాళ్ళంతా, విడ్డూరంగా మాటలు విరుచుకుంటున్నారు. పెళ్ళికుమార్తె తండ్రిగారు బుడితిలో పడ్డ ఎలుకలా కొట్టుకుంటున్నారు.

తమ్ముడిదగ్గరకొచ్చి "ఎక్కడైనా లెఖ్ఖ జతపడుద్దంటావా?" అన్నారు.

తమ్ముడు ఉగ్రరూపం దాల్చేడు. కళ్ళు చింతనిప్పుల్లా వున్నాయి.

"చాలు మీ పెద్దరికం" అని బావమరది వైపు ఒక్క చూపు చూసేడు.

"కుదురుతుంది కుదరకేం. మీ దగ్గరే వుంచండి." అని పెళ్ళికుమారుడ్ని సమీపించేరు తమ్ముడుగారు.

బావమరది అప్పల . నరసింహరాజుగారు "వాయించండర్రా భజంత్రీలూ, సిద్ధాంతిగారూ మీ మంత్రాలు కానివ్వండి, యీ పెళ్లి ఎలా జరక్కపోతుందో చూస్తాం" అన్నారు.

"బాబూ మర్యాదగా పీటలమీదకూర్చో, లేకపోతే పరువు దక్కదు" అన్నారు పెళ్లికూతురి పినతండ్రిగారు.

"లేకపోతే ఏం చేస్తారేమిటి? యీ పోటువ్యవహారం నాదగ్గర సాగదు" అన్నాడు పెళ్ళికొడుకు ధైర్యంగా.

"అదేదో చూద్దాం" అని శంకరం సుభద్రం కోసం చూసేరు. వాళ్ళు కనుపించలేదు.

"పెదబాబూ! నాలుగు తలుపులూ మూయ్యమ్మా యిదేదో చూస్తాట్ట వీడు" అని ఆజ్ఞాపించేరు పినతండ్రిగారు.

వెంటనే నాలుగు తలుపులూ మూసుకుపోయినై. పెళ్ళికొడుకుని తర్లించుకొచ్చిన వారందరికీ గుండెల్లో బెగుకు పట్టుకుంది. ఎంతో క్లుప్తంగా వచ్చేరు. చతురంగబలాలేవి తెచ్చుకోలేదు. ఆయుధాలసలే లేవు. యిక్కడ స్థానబలం విజృంభించింది. దూరాభారం నుండొచ్చేరు. గోపాలతో కుళ్ళిపోతున్నారు. ఎక్కడ కూర్చున్నవాళ్ళక్కడే కూర్చున్నారు. గట్టిచిక్కే తెచ్చిపెట్టుకున్నారు. ఏంచెయ్యడమో ఎవరికీ ఏమీ పాలుపోవడం లేదు.

పెళ్ళికుమార్తె మావగారూ పినతండ్రిగారూ కలసి సూరపరాజుని ఒక్కత్రోపు త్రోసి పెళ్ళికొడుకుని అమాంతం ఎత్తి ఒక్క కుదుపుతో పీటలమీద కూర్చోపెట్టేరు.

కల్యాణమండపం చుట్టూ చేరిన పిల్లలంతా అదిరిపోయేరు. పురోహితులు ఒక్క గుక్కలో మంత్రాలందుకున్నారు. రాజులముఖాలలో రౌద్రం శౌర్యం పుట్టిపడిపోతున్నాయి. వాయిద్యాలు అనేక శ్రుతుల్లో మోగుతున్నాయి పెళ్లి చూడ్డానికొచ్చినవాళ్లంతా నోళ్ళు గాలికి విడిచిపెట్టి చూస్తున్నారు.

"ఏమిటి కంగాళీ చట్రం" అనుకున్నారు తాతగారు.

అవతలి గదిలోనుండి ఒక్కసారి వంటకంతాలు మ్రోగేయి. కొంప అంటుకున్నంత గోల వినిపించింది. నలుగురం తలుపులుతోసుకుని వెళ్ళేం.

శంకరం, సుభద్రం చెరో తుపాకీ పుచ్చుకుని కల్యాణమండపం ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నారు. ఆడవారంతా అడ్డుకుని తుపాకీలు లాక్కోవడానికి చూస్తున్నారు. వీళ్ళిద్దరూ వాళ్లకు తుపాకీలు అందకుండా మీదికెత్తి వీరావేశంతో చిందులు వేస్తున్నారు.

వీళ్ళకి మతులుపోయినై. ఏఅఘాయిత్యం చేస్తారో అని నలుగురం తలపడి, బ్రహ్మప్రళయంమీద తుపాకీలు లాక్కుని అవతల గదిలో పెట్టి తాళం వేసేం.

అవతలి గదిలో స్త్రీలంతా నోళ్ళు నొక్కుకుని "అయ్యో భగవంతుడా" అని దేవుణ్ని ప్రార్థించుకుంటున్నారు.

శంకరాన్నీ సుభద్రాన్నీ గదిలో కూర్చోపెట్టి తిరిగి కల్యాణమండపం చేరి గుండెలమీద చేతులు వేసుకుని "హమ్మయ్య" అని కూర్చున్నాం.

ఇంతలో పెళ్ళరుగుమీద మళ్లా గొడవ జరిగింది. ఈసారి పెళ్ళికుమార్తె చుట్టూవున్న తెర ఒక్క వూపుతో ఎగిరిపోయింది.

అందరి దృష్టి అటుమళ్ళింది. వాయిద్యాలూ మంత్రాలూకూడా ఆగిపోయినై.

పెళ్ళికుమార్తె లేచి నిలుచుంది. ఏడువారాల నగలతోనూ ముస్తాబై యింతసేపూ తలవంచుకుని సిగ్గుతో కందిపోయింది. ఇప్పుడందర్నీ తలెత్తిచూసి ఒక్క త్రుటిలో గిరుక్కున వెనుదిరిగి అవతలి గది తలుపులు తోసుకుని వెళ్ళి పేరంటాళ్ళమధ్య పడింది. పెళ్ళికుమార్తె ననుసరించి తల్లిగారుకూడా వెళిపోయేరు.

తాతగారి కిదేం అర్థం కాలేదు. ఇంతమంది రాజుల్లోనూ పరువూ ప్రతిష్ఠా మంటగలిసేయి. "ఏమిటి దొమ్మరి మేళం! చేపల సంత" అనుకున్నారు.

తక్కినవారంతా నిర్ఘాంతపోయి స్తంభించిపోయేరు. ఐదు, పది, పదిహేను అరగంట గడిచింది. ఏ విషయం తేల్లేదు. సిద్ధాంతిగారు ముహూర్తం దాటిపోతుం దన్నారు.

"దాటిపోతే పోనీయండి రాజుగోరిమాట కేటి. నోగిట్లో సిన్నమిర్రగోరు యీ పెళ్ళికొడుకుని సేసుకోడాని కొప్పుకోడం లేదని సెప్పిరమ్మని అయ్యాలంతా నన్నంపినారు" అని దాసీ చిట్టెమ్మ సమాచారం తెచ్చింది.

"ఇదేమిటిది! ఈ యెత్తు మరీ పసందుగా వుంది!" అని తాతగారు చదరంగం బల్లకు అతుక్కుపోయి చూస్తూ వుండిపోయేరు.

పెదబాబు తలుపులన్నీ బారుగా తెరిచేడు. పెళ్లివారంతా ఒకరితో ఒకరు చెప్పకుండా పెళ్ళిగారంత ఖాళీచేసి చల్లగా జారుకున్నారు. పెళ్ళికొడుకు ఎలా వెళ్లేడో తెలీదు గాని ఆ వూళ్ళో ఏమాత్రం పిళ్ళకు నిలువెత్తు బంగారం పోసినా బండి దొరకలేదు. ఆడపెళ్లివారు ఏడుపులతో భోజనాలు చెయ్యకపోయినా బాగా రాజుగారు పెళ్లి భోజనం వదల్లేదు. ఏటపోతు లన్నీ ఖర్చైపోయినై సాయంకాలానికి అంతా ఇంటికి తిరిగొచ్చేం.

వస్తున్నప్పుడు బలగంలో రెండుబంట్లు ఎక్కడో పోయేయని దారిపొడుగునా తాతగారు నొచ్చుకుంటూనే వున్నారు ★